# రహదారుల ప్రక్కన చెట్ల ఎంపిక-సూచనలు

ఏ రహదారి అయినా- మట్టి రోడ్డు కానీయండి, తారు రోడ్డు లేదా సిమెంటు రోడ్డు-ఏదయినా సరే, దానికి రెండువైపులా చెట్లతో వున్నపుడు దాని అందమే వేరు. పచ్చని ఆకులతో నిండివున్నా, పూలదుప్పటి కప్పుకున్నా, సువాసనతో పలకరించినా, అరమగ్గిన పళ్ళతో పిట్టల్నీ, ఉడతల్నీ ఆహ్వానిస్తూవున్నా- ఎలావున్నా సరే, చెట్లతో ఆ దారికే ఒక ప్రత్యేకత వస్తుంది.

చెట్లు - ఒకసారినాటితే దశాబ్దాల తరబడి మనకు ఆహ్లాదాన్ని అందిస్తాయి, సేవచేస్తాయి. నాటేముందు వాటి ఎంపికలో కొద్దిగా శ్రద్ధ చూపితే, మన అవసరానికనుగుణంగా నడుచుకుంటూ మన ముందుచూపుకు అద్దం పడతాయి. కొద్దిపాటి ప్రణాళికతో మనవూరిని ముచ్చటగా తీర్చిదిద్దుకోగలమంటే- దానికి మనమంతా సర్వదా సిద్ధం, కదూ!

చెట్లన్నీ అందమైనవే, చెట్లన్నీ ఉపయోగకరమైనవే.  అయితే దేని ప్రత్యేకత దానిది. మన అవసరాలకనుగుణంగా ఎంపిక చేసుకోవడమే ముఖ్యం. కొన్నిచోట్ల మనకు నీడ కావాలి, కొన్నిచోట్ల పొందిగ్గా కరెంటు తీగలకు అడ్డు రాకుండా వుండాలి,  కొన్నిచోట్ల ప్రక్కలకు పెరిగి ఇరుకు కానీకుండా నిటారుగా వుండాలి. కొన్నిచోట్లకు ఎర్రని పూలు బాగుంటే, కొన్నిచోట్ల పచ్చనివి, ఇంకొన్ని చోట్ల గులాబీరంగువి. మరికొన్నిచోట్ల వాతావరణాన్ని పరిమళభరితం చేయగలిగితే బాగుంటుంది.  కంగారేంలేదు, మన అవసరాలన్నిటికీ అనువైన చెట్లజాతులు మనకెన్నో వున్నాయి.  మనం చెయ్యల్సిందంతా కొద్దిగా సమయం వెచ్చించి, సరైన ప్రణాళికతో ఈ చెట్లను ఎన్నుకుని నాటుకోవడమే.

ఇంకెందుకాలస్యం, ఈ చెట్ల ప్రపంచంలోకి వెళ్ళి వాటిని పరిచయం చేసుకుందాం, పదండి.

## 1. జాతీయ రహదారుల ప్రక్కన నాటుకోవడానికి:

వెదల్పయిన ఈ రహదారుల ప్రక్కకు పెద్దగా పెరిగే వృక్షజాతులు అనువుగా వుంటాయి.ఇవి ప్రధానంగా పచ్చని ఆకులతో గుబురుగా పెరిగి, నీడనిచ్చేలా వుండాలి. ఆకులు రాలినా మళ్ళీ తక్కువ సమయంలోనే చిగురించి ఎప్పుడూ పచ్చదనంతో వుండాలి. పూలుకూడా వుంటే బాగుంటుంది. పళ్లను (మనంతినడానికే కానక్కర్లేదు, పక్షి, జంతుజాలానికి కడుపునింపినా చాలుకదా ) ఇవ్వగలితే ఇంకా బాగుంటుంది.

మన స్థానిక వృక్షజాతుల్లో కొన్ని ఈ అవసరానికి అతికినట్లుగా సరిపోతాయి. ఇవి తరతరాలుగా మన ప్రాంతంలోనే పుట్టి పెరిగినవి, మన నేలలకు, మన వాతావరణానికి అనువైనవి. మన వూరి మనుషుల్లాగానే మనకు చిరపరిచితమైనవి, ఆత్మీయమైనవి. దాదాపు ఇవన్నీ వాయుకాలుష్యాన్నీ, శబ్దకాలుష్యాన్నీ తగ్గించడంలో కూడా ఎంతో ఉపయోగపడతాయి.

**ఉదా :**

చింత

వేప

రావి

జివ్వి

నేరేడు

నాటు మామిడి

సిస్సు

నిద్రగన్నేరు

తంగేడు

అడవిబాదం

ఏనుగుతొండం

పచ్చతురాయి ( వలస వచ్చినా సొంత చెట్టులా కలిసిపోయింది)

## 2. వూరిలోని ప్రధాన రహదారి ప్రక్కన నాటుకోవడానికి:

ఇవి రంగురంగుల పూలతో కనువిందు చేసేలా వుండాలి. ప్రతి ఋతువులోనూ ఏవోకొన్ని చెట్లయినా పూలతోవుండేలా చూసుకోవాలి. ఇవి చాలావరకు వేగంగా పెరుగుతాయి.

**ఉదా:**

ఎర్రతురాయి

నీలితురాయి

పచ్చతురాయి

కాంచనము

తూలిప్ చెట్టు

చెన్నంగి

పింక్ ట్రంపెట్

యెల్లో ట్రంపెట్

అవలాండ

పున్నాగ

తంగేడు

పూలు ప్రముఖంగా కనిపించకున్నా ఎన్నుకోతగినవి:

కానుగ

పొగడ

## 3. ఎలక్ట్రికల్ లైన్ల క్రింద నాటాల్సివచ్చినపుడు:

ఇవి పరిమాణంలో కొద్దిగా చిన్నగా వుండే వృక్షాలు. అందువల్ల కొమ్మలు లైన్లని తాకుతున్నాయని ఎడాపెడా కొమ్మలు నరకడం, దాంతో వాటి ఆకారంపోయి వికారంగా తయారవడం వంటి సమస్యలుండవు.

**ఉదా:**

సువర్ణ గన్నేరు

దేవ గన్నేరు

పచ్చ గన్నేరు

తెల్ల కాంచనం

పచ్చ కాంచనం

కార్డియా

సింధూరం

బాటిల్ బ్రష్

## 4. పాఠశాలలు, కళాశాలలు, పంచాయితీఆఫీసు వంటి వాటి ప్రాంగణాల్లో నాటుకోవడానికి:

అందమైన పూలతో కొన్ని, చక్కని సువాసనతో కొన్ని, చల్లని నీడనిస్తూ కొన్ని - ఇలాంటి ప్రదేశాల్లో నాటే వృక్షాలు ప్రధానంగా ఆహుతుల అవసరాలు తీర్చాలి.

ఉదా:

పాల

తెల్లమద్ది

పొగడ

నక్కరేగు

రేవడి చెట్టు

కొండగొలుగు

లక్ష్మితరు

తూలిప్ చెట్టు

పింక్ ట్రంపెట్

యెల్లో ట్రంపెట్

అవలాండ

చెన్నంగి

సింహాచలం సంపెంగ

## 5. పశువులు మేయకుండా వుండాల్సివచ్చినపుడు / చెట్లు పెరిగే వరకు మధ్యలో ఖాళీని నింపేందుకు :

కొన్నిసార్లు కొన్ని ప్రదేశాల్లో కంచె వేసి చెట్లను పరిరక్షించడం సాధ్యం కాదు. అలాంటి చోట్లకు పశువులు మేయని చెట్లను నాటుకోవాల్సివస్తుంది. అలాగే నాటిన మొక్కలు పెరిగి వాటి పూర్తి బాధ్యతను అవి తీసుకునేలోపు మధ్యలో అందం కోసం కొన్ని జాతుల మొక్కల్ని జత చేసుకోవచ్చు. పెద్ద చెట్ల నీడలో క్రమేపీ వీటి పూలు, పెరుగుదల తగ్గిపోతాయి.

**ఉదా:**

గన్నేరు

దేవగన్నేరు

పచ్చగన్నేరు

చిన్నతురాయి

కాగితం పూలు

## 6. ఇళ్లముందు కొద్దిగానే స్థలంవుంటే:

కొద్దిగానే స్థలం వుంటే ఇంట్లోకి ఉపయోగపడే, చిన్నగావుండే చెట్లను- ఎవరి అభిరుచినిబట్టి వారు ఎంచుకోవాలి.

**ఉదా:**

పారిజాతం

దేవగన్నేరు

రాచ ఉసిరి

గోరింట

ఎలాంటి మొక్కలు నాటాలో నిర్ణయించుకున్నతర్వాత ఇంకొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మొక్కలను తెచ్చుకునేటపుడు కనీసం 4 అడుగుల ఎత్తుతో దృఢంగా వున్న మొక్కల్ని ఎంచుకోండి. అన్నిరకాల మొక్కల్నీ కలిపి నాటవద్దు. రోడ్డుకు రెండువైపులా ఒకేవిధమైన మొక్కలను నాటుకోండి. ఒక రోడ్డుకు ఒక రకాన్ని ( చిన్న రోడ్డయితే) లేదా అటు పది, ఇటు పది చొప్పున ఒక్కొక్క రకాన్నిగాని (పొడవాటి రోడ్డయినపుడు) నాటుకుంటే పెరిగాక అందంగా కనిపిస్తాయి.

## చెట్లు నాటుకునేటపుడు తీసుకోవల్సిన కొన్ని జాగ్రత్తలు:

మొక్కల వరుస వంకర లేకుండా జాగ్రత్తపడుతూ మొక్కకు, మొక్కకు మధ్య కనీసం 15 అడుగులు వుండేలా చూసుకుని గుంతలు తీసుకోవాలి. గుంత ఎటుచూసినా 2 అడుగులు వుండేలా తీసుకుంటే మొక్క బలంగా, వేగంగా ఎదుగుతుంది. 3 వంతుల మట్టి, 1 వంతు పశువుల ఎరువుతోపాటు గుంతకు 1 కేజీ చొప్పున వేపపిండిని కలిపి 3/4 లోతువరకు గుంతను నింపుకోవాలి. వేపపిండి ఎరువుగానూ, చెదలును అరికట్టే క్రిమిసంహారిణిగానూ కూడా పనిచేస్తుంది. మొక్కలు వర్షాకాలంలో నాటుకోగలిగితేమంచిది. ఐతే, అవసరమైనప్పుడు నీళ్ళు పోయగలిగితే ఎప్పుడు నాటుకున్నా పర్లేదు. గుంత నిండి, ఇంకిపోయేలా నీళ్లు పట్టుకుని, సాయంత్రంపూట మొక్కలు నాటుకుంటే, అవి రాత్రికి సేదతీరి

ఆనందంగా కుదురుకుంటాయి. మొదట్లో వారానికి 2-3 సార్లు ( అవసరాన్ని బట్టి) నీటితడి ఇవ్వగలిగితే, తర్వాత క్రమంగా తగ్గించుకోవచ్చు. మొక్క నాటినపుడే బలమైన కర్రతో ఊతమిచ్చి కాండాన్ని, కర్రను కొబ్బరితాడుతో ఒకటి రెండు చోట్ల '8' లాగా కడితే వంగిపోకుండా వుంటుంది. మొక్క పెరిగేటప్పుడు సంవత్సరం మధ్యలో 2 సార్లు పాదులు చేసి, అనవసరమైన లేదా అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలు కత్తిరిస్తే మొక్క చక్కగా పెరిగి మంచి రూపాన్ని సంతరించుకుంటుంది. నేలమీదినుంచి 3 అడుగుల ఎత్తువరకు ప్రక్క కొమ్మలు తీసివేస్తూవుంటే దృఢంగా, చక్కని ఆకృతితో పెరుగుతుంది. రక్షణకోసం కంచెను ఏర్పాటు చేయగలిగితే మొక్క మొదలునుంచి కనీసం అడుగు వ్యాసార్థంతో ఏర్పాటు చేయాలి. ఏవైనా మొక్కలు ఎక్కడైనా చనిపోతే 1-2 నెలల్లోపే తిరిగి నాటుకోండి. అందుకే మొక్కలు తెచ్చుకునేటపుడే అవసరమైన వాటికంటే దాదాపు ఒక 5% ఎక్కువ తెచ్చుకోండి.

అన్నిటిలాగానే మీదైన ప్రత్యేకతతో, శ్రద్ధతో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించండి. ఎందుకంటే ఈ మొక్కలే పెద్ద చెట్లయి మీ మనుమలు, మనుమరాళ్ళకు కూడా మీ క్రమశిక్షణ ను, అభిరుచిని, సమాజం పట్ల, భవిష్యతరాలపట్ల మీ శ్రద్ధను, నిబద్ధతను తెలియజేయడానికి సజీవసాక్ష్యాలవుతాయి.

## సులువుగా గుర్తించేందుకు కొన్ని చిత్రాలు

ఈ చెట్లన్నీ దాదాపు మీకు తెలిసినవే. అయితే ఎవరూ ఏ మాత్రమూ పొరపడకుండావుండేందుకు ఈ కొన్నిటి చిత్రాలు మీకోసం -

*Samanea saman* - Rain Tree /నిద్రగన్నేరు





*Cassia siamea* - తంగేడు







*Peltophorum pterocarpum* - Copper pod Tree /పచ్చతురాయి







*Dalbergia sissoo*- Sissu/ సిస్సు







*Strculia foetida* - Java Olive /అడవిబాదం





*Kigelia pinnata* - Sausage Tree / ఏనుగుతొండం







Delonix regia- Gulmohar/ ఎర్రతురాయి





Jacaranda mimosifolia-  Blue Jacaranda / నీలితురాయి





*Bauhinia purpurea* - Orchid Tree /కాంచనము





*Spathodea companulata*- Tulip tree/ తూలిప్ చెట్టు





*Lagerstromia speciosa*- Pride of India / చెన్నంగి





*Tabebuia argentia* – Golden Trumpet Tree / ఎల్లో ట్రంపెట్





*Tabebuia rosea* – Pink Trumpet Tree/ పింక్ ట్రంపెట్





*Tabebuia avallandae* – Avalanda / అవలాండ






*Millingtonia hortensis* – Tree Jasmine / పున్నాగ





*Mimusops elangi*- Spanish Cherry / పొగడ





*Callistemon viminalis* – Bottle Brush / బాటిల్ బ్రష్





*Cordia sebastina*- Orange Cordia / కార్డియా





*Tecoma stans*- Yellow Bells / సువర్ణ గన్నేరు





*Thevitia peruviana* – Yellow Oleander /పచ్చగన్నేరు





*Plumeria obtusa* – Plumeia/ దేవగన్నేరు





*Bauhinia tomentosa* – Yellow Bauhinia / పచ్చ కాంచనం






*Bauhinia acuminata* – Snowy Orchid Tree / తెల్ల కాంచనం





*Bixa Orellana* – Annato / సింధూరం





*Terminalia arjuna* – Arjun / తెల్ల మద్ది





*Michelia champaca* –Champaca / సింహాచలం సంపెంగ






*Simaruba glauca* – Paradise Tree / లక్ష్మీతరు





*Ficus benzimina* – Weeping Fig / కొండ గోలుగు





*Dillenia indica* – Elephant Apple / రేవడి చెట్టు







*Muntingia calabura*- Bird Cherry/ నక్క రేగు







*Nerium oleander* - Nerium / గన్నేరు





*Caesalpinia pulcherrima* – Peacock Flower / చిన్న తురాయి





*Nyctanthus arbor-tristis* - Parijat/ పారిజాతం






*Phyllanthus acidus* – Star Gooseberry / రాచ ఉసిరి





*Bougainvillea* sps - Bougainvilla/ కాగితం పూలు



*Lawsonia inermis* – Henna / గోరింట





*Manikara hexandra* - పాల

